ఒకప్పుడు...


అంటే ... దాదాపు పదేళ్ళ క్రితం మాట! ఆయన్ని చూస్తే... మనసు మంచి గంధంలో ముంచినట్లుండేది. నిలువెల్లా ఉత్సాహంగా మల్లెల పూాయలలో ఉగినట్లుండేది! మా అందరికి ఆయన ఆదర్శం! ఆయన వాక్కు... వేదవాక్కు, ఆయన ఆజ్ఞ సుగ్రీవాజ్ఞగా భావించేవాడ్ని! కష్టం... సుఖం, అన్నీ ఆయన సలహామీదనే దాటే వాళ్ళం! ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన్ని శ్రీరామచంద్రుడిలా భావించేవాడ్ని! వరసకి తమ్ముడ్ని కాకపోయినా లక్ష్మణుడిలా సేవించాను.

ఆయన పేరు విహారి!

అలాంటి విహారికి... నాకూ మధ్య సంబంధాలు తెగిపోయాయి. పదేళ్ళయింది. నా వయస్సు ముప్పై! ఇప్పుడు.

# ఓ మామయ్య కథ

## జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం




ఇప్పుడు...

ఆయన్ని తలుచుకుంటే చాలు! శరీరానికి కారం రాసుకుంటున్నట్లు వుంటుంది! అరికాళ్లో పేతకొండి గుచ్చుకున్నంత సలుపు రగులుతుంది! దురదాకు గుండ మెదడు పొరల్లో ఇంకినట్లు ఫీలింగ్.

ఇప్పుడు ఆయన దగ్గర్నుంచి టెలిగ్రాం వచ్చింది. తను ఫలాన బండికి వస్తున్నానని, వచ్చి రిసీవు చేసుకొమ్మని! తలవని తలంపులా ఈ సుదీర్ఘ విరామం తర్వాత ఆయన రాకలో ఆంతర్యం ఏవిటో?

నీరు దిగిన రాయిలా వుండే అమ్మగొంతులో బాధ శేష ప్రశ్నలా ధ్వనిస్తోంది! వూపిరి కట్టేసినట్లుగా చరిస్తోంది!

వుండుండి... "ఇన్ని పెళ్ళిళ్ళో... అక్కర్లు అచ్చట్లు... ముచ్చట్లు ఒక్క రెక్కమీద వెట్టుకొచ్చావు. అప్పుడు కనబడని మనం ఇన్నాళ్ళకి కనిపించడం విడ్డూరమే" ఏదో లోకంలో వున్నట్లు కష్ట పడింది.

అరగంట ముందుగా బండి వచ్చింది! విహారి మావయ్య దిగాడు. ముఖంలో మునపటి కళ లేదు. కళ్ళలో గతంలో కదలాడిన ధీమా కావరావడం లేదు. నల్ల కళ్ళద్దాల స్థానే తెల్లద్దాలు వచ్చివై. వంకీలు తిరిగిన నల్లజుట్టు పండి వంగి పోయిన వరిచేనులా మారింది.

మారనిదల్లా... ఆ ఒక్క చిరునవ్వు! ఆ చిరునవ్వు మాటున ఎన్నో చరిత్రలు తిరగరాసిన ఘనుడు! ఇప్పుడు ఏ చరిత్ర జీరో టవర్‌కి చేరిందో ఆయనకి. అహంకారంతో రొమ్ము విరుచుకున్న తాటి చెట్టులాంటి మనిషి. వంగిన విల్లులా నడుస్తున్నాడు.

'మా అక్కయ్య బాగుందా?'

'ఎవరూ మా అమ్మా'... మరుగ్గా చూసి, గంభీరంగా నవ్వేడు. ముందు నాకక్కయ్య! తర్వాతనే మీ అమ్మ అయింది!" భుజంమీద చెయ్యి వేశాడు.

అది ఆయన అలవాటు. భుజం మీద చెయ్యి వేసి, హాయిగా చెబుతూ... భూలోకంనుండి ఊర్ధ్వ లోకంకి తీసుకెళ్ళటం వాడి అలవాటు. అని నాన్న అంటూ వుండేవాడట! నాకు మాత్రం ఊర్ధ్వలోకం నుండి అధోలోకంలోకి తోసేయ్యటం ఈయన నైజం

అనిపిస్తుంది. వాస్తవం కూడా నా అనుభవంలో.

నేను మెల్లగా ఇవతలకి జరిగాను.

ఆయన ఏవేవో చెబుతున్నాడు! నా చెవులకి తలుపులు వేసుకున్నాను. నా నైజమది. వినడం ఇష్టం లేకపోతే తలుపు వేసుకోడం అభ్యాసం మీద అలవర్చుకున్నాను. నా అనుభవం నేర్పిన పాఠం కూడా!

ఆటో దిగాం!

అమ్మ... గుమ్మం అవతలనుంచుంది.

మావయ్య వీధి గేటువద్ద ఆగి చూస్తున్నాడు. కను కొలకుల్లో లీలగా తడి! ఎక్కడో రక్త సంబంధపు తంత్రులు సున్నితంగా కదిలాయిలా వుంది.

స్లో మోషన్ పిక్చర్‌లా సన్నివేశం!

ఎన్నో ఉపద్రవాల్ని తన పలకరింపుతో పడగొట్టిన మావయ్య పెదవి కదలిక లేదీసారి.

'కాళ్ళు కడుక్కునేందుకు నీళ్ళియ్య'' హెచ్చరించింది అమ్మ నన్ను.

మేజా బల్లవద్ద కుర్చీలో ఆయన... వంటగది మండిగం వద్ద అమ్మ... వీధిగుమ్మం తలుపు ఆనుకుని నేను, ట్రయాంగిల్ షేపులో చింతరువుల్లా!... మనసులో ధారాళమైన వుక్కపోతగా!

మావయ్య ఆప్యాయంగా పెదవి కదిపితే... అమ్మ ఏడుపు వుద్ని దాటుతుంది... నాకు తెల్సు. సానుభూతి కరువైన జీవితం అమ్మది.

సమయం... సందర్భం అలా వచ్చాయి. పదేళ్ళ నాటినుంచి గూడు కట్టుకున్న ఆక్రోశం... ఉక్రోషం... గట్టు తెంచుకున్న వరదలా మారుతుంది.

నా ఆలోచనలు వెనక్కి నడిచాయి.

నేను టెంత్ ఎగ్జామ్స్ రాస్తున్నాను. అర్ధరాత్రి టెలిగ్రాం వచ్చింది తెనాలి నుంచి, నాన్నకి ఒళ్ళు కాలిందని. నాన్న హోటల్ నడుపుతాడు అప్పట్లో మా పరిస్థితి బాగుండేది. నాన్నకి చదువు రాదు. మావయ్య కూడా నాన్న సహకారంతో చదువుకున్నాడట... అదో కథ. అందుకే నన్ను మావయ్య దగ్గర విడిచారు. నెలకి నాల్గువందలు ఫించనుగా అందేవి మావయ్యకి.

నేను... మావయ్య. అత్తయ్య తెనాలి వెళ్ళాం. పన్నెండు రోజుల కర్మకాండ ముగించాను. పదమూడోరోజు పాయసం భోజనంతో కర్మక్రతువు ముగుస్తుంది. అప్పటికి తెల్సింది నాకు. నా చేతిలో వెన్న జారిపోయిందని. హోటల్ దివాళా తీసింది. వేరే హోటల్లో నాన్న పని చేస్తున్నాడని అక్కడే ఈ యాక్సిడెంట్ జరిగిందని. హోటల్ యజమాని వారి సహకారంతోనే ఈ కార్యక్రమం దివ్యంగా జరిగిందని విన్నా.


నాకు జీవన్మరణ సమస్య! ఆరుగురు సభ్యులుకల కుటుంబం మాది. నేను ఎలా ఈదాలి?

భూమ్యాకర్షణ శక్తికి అందని దూరంగా మరో గ్రహ ఆకర్షణ శక్తికి అందని... శూన్యంలో, చేతులు పైకెత్తి నిలబడి వున్న ఫీలింగ్!!

ఆట్టహాసంగా ఏవీ లేకపోయినా... ఉన్నదాంట్లో తృప్తి పడడం మా కలవాటే. నాన్న ఉచ్చరించే తారకమంత్రం అది. కానీ చిల్లిపడ్డ గాలిపోయిన బంతిలోకి ఎలా గాలిని నింపాలి. దాన్ని యథాస్థితికి ఎలా తేవాలన్నదే నా సమస్య!

నిద్ర పట్టక పెరట్లోకి వెళ్ళాను.

అక్కడ...




సహాయం



"ఆ అమ్మాయిని అంత తేలికగా ఎలా వల వేసుకోగల్గావు."

"వెరీ సింపుల్" చెప్పాడు కామేషం.

"ఎలా?"

"మా యింటి ప్రక్క నున్న తను చేపలు పడ్తుంటాడు" అతడితో సలహా తీసుకున్నా.

వై. శ్రీనాథ్‌రెడ్డి, పెద్దజూటూరు

గిలకబావి చెప్టామీద పడక్కుర్చీలో మావయ్య... చెప్టా గట్టుమీద అత్తయ్య! గుసగుసలు లీలగా వినపడ్డాయి నాకు.

'మీరేం మెత్తపడకండి! వాళ్ళ చావు వాళ్ళు చస్తారు.

"నాకు తెలియదూ!" గుంభనంగా నవ్వుతూ మావయ్య మసక వెన్నెల్లో!

నా దారి మూసుకుపోయింది. నగ్నసత్యం నాకు బోధపడలా అప్పుడు. ఏదో విషయం అనుకున్నాను.

తెల్లారింది...

...కాఫీల వేళ అడిగింది అమ్మ.

"ఇప్పుడు నీ మీదే ఆధారపడ్డారీ తమ్ముడు. వాడి కేదయినా ఉద్యోగం ఇప్పిస్తే... నీ పేరు చెప్పుకుని గుట్టుగా ఈ సంసారం ఈదుకొస్తాం! ఇప్పుడు మా పరిస్థితులు నీకు తెలియనివి కావు" వేప గింజల్లా కన్నీళ్ళు రాలుతున్నాయి.


నిజమే! చూద్దాం! నేను మళ్ళీ వస్తాగా!

వెళ్ళిపోయారు.

పన్నెండు మాసికాలైపోయాయి. సంవత్సరీముఖం వడిలేశాం! ఇంట్లో వస్తువులు ఒక్కొక్కటిగా వీధిలోకి నడిచి... సమస్యల వికృత మేఘాలు పూర్తిగా మమ్మల్ని తిప్పేశాయి. బరువు బాధ్యతలు కావడి కుండలు భుజానికి లేచాయి. ఝుక్క... వోణి ... వాణీలు చీరెలు కడ్తున్నారు. మావయ్య దగ్గర్నుంచి ఉత్తరం లేదు. మనిషీ పత్తాలేదు కనీసం సంవత్సరీకానికి కూడా రాలేదు.

చివరకి... ఓ రోజు అమ్మ వెళ్ళింది.

పదివేలున్నా లేందే ఏ ఉద్యోగం వస్తుంది? విలువలేని టెంత్ నీకేమున్నా ఓపిక వుంటే పదివేలు చూడు. ప్రయత్నం చేస్తా! కాకుంటే... నన్నో మంచి సలహా ఇమ్మంటే ఇస్తా! ఎక్కడున్నా ఓ బడ్డీ పెట్టండి.




కష్టపడితే రోజెళ్ళక పోదూ! వానపాము వానపాములా బ్రతకాలి గాని పైకి ఎగరాలంటే ఎలా? ఏదో వచ్చావు కాబట్టి రెండు రోజులుండి వెళ్ళు, మీ మరదలకి ఆరోగ్యం బావుండ లేదు. మైనా తిండి పడేస్తుంది" అన్నాడట.

పొద్దు తిరుగుడు పువ్వులా వచ్చింది అమ్మ!

మా దురదృష్టానికి చింతించాలి...! అంతే...

ఆకలికి ధైర్యం మెక్కువ. బ్రతకటం నేర్పుతుంది. ఈతరాని వానిని చెరువులోకి విసిరేస్తే ప్రాణభయంతో కాలూ చెయ్యి కదిలించి ఎలా బైటకి వస్తాడో... అలా...

నేను హోటల్లో చేరాను.

అక్కడ పరిచయమైనారు నారాణరావుగారు. మా హోటల్ రెగ్యులర్ కష్టమర్ట ఆయన. నాన్నమీద అభిమానం. నాన్న చేతి ఇడ్లీలు తిని తనింత వాడినైనాని చెబుతుంటాడాయన.

ఆయనే దారి చూపించాడు.

కోర్టు గెస్ట్ హౌస్‌కి వంటవాడిగా చేరాను.

తర్వాత చాలా రోజులకి... నందనరావు కనిపించేడు బజారులో. వాడు మా పిన్ని కొడుకు. ఈ వూరికి బదిలీయైందట. నాకంటే సంవత్సరం చిన్న. బలవంతంమీద వాళ్ళింటికి తీసుకువెళ్ళాడు. భార్యని పరిచయం చేశాడు. ఇద్దరు పిల్లలు, రబ్బరు బొమ్మల్లా వున్నారు. ఆ సంగతి అంతా చెప్పాడు. మావయ్యే తనకి ఉద్యోగం ఇప్పించాడని.

గుండ్రాయి కింద జారిన కుంకుడుగింజ మర్మస్థానంలో తగిలినట్లైంది. నిలువెల్లా జిగురు డబ్బాలో చిక్కు పడినట్లనిపించింది. గుండె కోణాల్లో పిన్నీసులు పెట్టినట్లనిపించింది.

వచ్చేశాను.

సాయంత్రం అమ్మకి చెప్పాను. వాడునాలా టెంత్‌గాడేగా... వాళ్ళమీద ఎంత అభిమానం చూపేడు" అంటూ కష్టపడ్డాను.

"నాకు తెల్సు ఏనాడో! నువ్వు బాధపడతావని చెప్పలేదు. ఇంతకాలం. మావయ్య ఇంటిపక్కావిడ ఓ పెళ్ళిలో కల్సింది. ఆమెకి అత్తయ్యకి పెరటిగోడ స్నేహంలే! ఆవిడ చెప్పింది. "వాళ్ళు వంటలు చేసుకుంటున్నారు. పరువు తక్కువ మనుషులు. వాళ్ళతో పొత్తు ఎలాగండి. అందులోనూ ఈయనగారేమో ఆఫీసర్. రికమెండ్ చేస్తే మన స్థాయి తగ్గ వాళ్ళకి చేయాలిగాని. అలగా జనంకి చేస్తే ఎంతనామర్దా!" అందట, అవి.

ఈ వేళంటే ఆఫీసరైనాడు. ఒక నాడమేన్నా వెండి చెంచాతో పుట్టాడా! తాతయ్య మాత్రం వీధి వీధి తిరిగి ఇడ్లీ అమ్ముకున్నవాడు గదూ! తాతయ్య మంచాన పడితే ఆ సంసారం మొత్తం ఈదింది. నాన్నగారేకదూ! శారద పిన్నికి... కోమలి పిన్నికి పెళ్ళిళ్ళు చేసింది. నాన్నకదూ! ఆనాడు వంటవారం కానివారం ఈనాడైనామా! మన హోటల్లో తినగదూ ఇంతింత వాడైంది!" ఉక్రోషంగా అరిచేను ఆనాడు.

నా మీద ... మీకు, ద్వేషం అసహ్యం వుండవచ్చు ఉపోద్ఘాతంగా అన్నాడు మావయ్య.

మేమెంతటి వారం. వంటవారం. మా అలస్యం. ద్వేషం మిమ్మల్నేం చేస్తాయి. వేడినీళ్ళకి ఇళ్ళు కాలుతాయా" కోదండంలోంచి దూసుకు వచ్చిన రామబాణంలా వచ్చాయి అమ్మ నోటి వెంట.

సందు దొరకలేదనకి. కాదు ఎందుకో సందు చేసుకోలేదాయన." గతం గతః మీ పట్ల అమానుషంగా ప్రవర్తించిన మాట నిజం క్షమిస్తారని ఆశిస్తాను." డబ్బుత్తికతో అన్నాడాయన.

మేం మాట్లాడ లేదు!

నీ పరిస్థితి ఏమీ బాగుండలేదు. కొలిమిలో పడ్డ ఇనుప ముక్కలా వున్నాను. పెద్దాడు తట్టా బుట్టతో వేరు పడ్డాడు. చిన్నవాడు ఎటు వెళ్ళాడో తెలియదు. ఏమైపోయాడో తెలియదు. పెద్దల్లుడు శాంతని వదిలేశాడు. దానికి ఇద్దరు పిల్లలు. చిన్నది పార్వతి దాన్ని కాలేజిలో చేర్పించలేక పోయాను.

నా ఉద్యోగం పోయి నాల్గు ఏళ్ళయింది. ఎ.పి.బి వాళ్ళకి దొరికిపోయాను. అదంతా నందనం చలువ అనుకో...

ఒరేయ్ సత్యం! మీ కోర్టులో టైపిస్టు పోస్టుకి ఇంటర్వ్యూ వచ్చింది. పార్వతికి, నువ్వు, జడ్జిగారు సన్నిహితంగా వుంటారట గదా! నీ చేతి భోజనం ఆయన చాలా ప్రీతిట గదా! అందుకే ఆశల గంప నెత్తుకుని వచ్చాను. ఈ కాస్త పని చేసి పెట్టు. నా సంసారం ఓ దారిన వేసిన వాడివవుతావు. దానికి భవిష్యత్తు కల్పించిన వాడివవుతావు.

రెండు చేతులు పట్టుకుని ప్రాధేయపడుతున్నాడు మావయ్య. అమ్మ కనుగవ్వలో దర్పంతో కూడిన చిరుదరహాస లేఖ!

నా కళ్ళముందు నారాయణరావుగారు కదిలారు. ఆయన మాటలు గుర్తుకొచ్చాయి. అవకాశం వుంటే అపకారికైనా వుపకారం చెయ్యి లేకుంటే కనికరంతో వదిలెయ్యి.

నాచేత ఒట్టు వేయించుకుని... షడ్రసోపేతమైన విందు కుడిచిన భోక్తలా గడప దాటాడు మావయ్య.

మరో వారం కల్లా పార్వతి టైపిస్టయింది.

ఆ తర్వాత...

ఓ రోజు... నేతి వుండలు తింటూ చెప్పింది పార్వతి మా ఇంట్లో.

నాన్న అలా చెప్పాడా? అంటూ ఆశ్చర్యపోయింది. అంతా కల్సి వున్నారట మావయ్య ఇంకా రిటైరు కూడా కాలేదట... రెండు అపార్ట్‌మెంట్స్ కొనుక్కున్నారట. గిరి, హరీలు ఇద్దరూ మంచి ఉద్యోగాలు చేసుకుంటున్నారట. ఇంకా పెళ్ళిళ్ళు కాలేదట. నాళ్ళన్నయ్య గురించి చెప్పింది.

అమ్మ ముక్కు మీద వేలేసుకుంది.

మావయ్య గడప దాటుతుంటే వెనకనుంచి అమ్మ అన్న మాటలు గుర్తు కొచ్చాయి నాకు...

కనీసం ఆప్యాయత లేకపోతే పోయే ఫార్మాల్టీ కైనా బాగున్నారాని అడగటం. వివరాలడగటం కూడా లేదాయే. కనీసం పెళ్ళి చేసుకోలేదేంరా. అని అడగడం కూడా మానేశాడు.

నా మనసు వితర్కించుకుంది. వితర్కంలోంచి జారిపడ్డ అక్షరాల్ని ప్రోది చేస్తే...

లౌక్యము లేక సౌఖ్యం లేదోయ్! అనిపించింది.

మావయ్య లాంటి వాళ్ళు అంతే! వాళ్ళ సుఖం కోసం వాళ్ళ అవసరాలు గడుపుకోవటం కోసం వానపాముల్లా చేరుతారు. అనవసరం అనుకుంటే మట్టి పొరల్లోంచి బైటకి రారు. అంతే వాళ్ళ నైజం.

పై నుంచీ కొత్త నెత్తురు ఎక్కిస్తుంటే, కిందనుంచీ పాత రక్తం తోడేస్తున్నట్లుగా అయింది నాకు.

□□